సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,12 జనవరి 2024



## వైసిపి ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ యాదవ్,చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కంభం





**విజయరాజుఏలూరు,సూర్యబ్యూరో** : వైయస్సార్సీపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థిగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు తనయుడు కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. గురువారం రాత్రి తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద మీడియా పాయింట్లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డి రాష్ట్రంలో 6ఎంపీస్థానా లు,15ఎమ్మెల్యే స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అందులో ఏలూరు పార్లమెంట్అభ్యర్థిగా కోటగిరి శ్రీధర్ స్థానంలో కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను, చింతలపూడి(ఎస్సి)నియోజకవర్గానికి ఎమ్మెల్యే వి.ఆర్ ఎలిజా స్థానంలో రవాణా శాఖ అధికారి కంభం విజయరాజును ఖరారు చేసి ప్రకటించారు. గత కొంతకాలంగా విజయరాజుఎరు వినిపి స్తుండగా,ఎంపీఅభ్యర్థిగా, అనూహ్యంగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ పేరు ప్రకటించారు. ఇప్పటికే మూడు జాబితాలు ప్రకటించిన వైసీపీ అధిష్టానం అందులో ఏలూరు పార్లమెంటుపరిధిలోని పోలవరం (ఎస్టీ)చింతలపూడి(ఎస్సి)రిజర్వుడు స్థానాల తో పాటు, ఏలూరు ఎంపీ సీటుకు అభ్యర్థులను ప్రకటించింది. కానీ ఇంతవరకు నరసాపురం పార్లమెంటు పరిధిలోని ఏఒక్క శాసనసభ, ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించకపోవడం గమనార్హం.

# అంబేద్కర్ జీవితం భావి తరాలకు ఆదర్శం

అందరికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది ..
భారతదేశం గర్వించదగిన వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ ..
తాను విజయవాడ కమిషనర్‌గా ఉన్నప్పుడు విగ్రహం స్థలం ఎంపికలో కీలక పాత్ర





**ఏలూరు,మేజర్‌న్యూస్** : ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని రచించిన భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌అన్నారు.విజయవాడలోఈనెల 19వతేదీన డా.బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగులకాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం ప్రారంభిస్తున్న సందర్భంగా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం సామజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎస్పీ, జాయింట్ కలెక్టర్, పలువురు జిల్లా అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో అన్నింటికన్నా ముఖ్యమైంది రూల్ ఆఫ్‌లాఅని,రాజ్యాంగం దానిని నిర్దేశిస్తుంద న్నారు.డా.బి.ఆర్.అంబేద్కర్‌రాజ్యాంగంరచించి75 సంవత్సా రాలు అయినప్పటికీ ఇప్పటికీ ప్రపంచంలోని పెద్ద దేశాలన్నీ మన రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకునివారి దేశ రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారన్నారు.అటువంటిరాజ్యాంగాన్ని అందిం చిన భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ మన దేశ జాతి గర్వించదగిన వ్యక్తిఅనికలెక్టర్ కొనియాడారు. విజయవాడలో డా. బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు ప్రతిపాదనల సమయంలో తాను విజయవాడ మునిసిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్నానని,విగ్రహంఏర్పాటుకు ముఖ్యమంత్రి కి రెండు ప్రదేశాలుతెలియజేయగా విజయవాడ సిటీ మధ్యలోని పి.డబ్ల్యూ. డి.గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయాలనీ, విగ్రహాన్ని ప్రతీ వ్యక్తి చూసేందుకు అనువైన ప్రదేశంలో ఉండాలని, సిటీ లో ఏ ప్రాంతంలోనుండి చూసినాకనిపించేలాఉండాలని ముఖ్యమంత్రి చెప్పి, పి.డబ్ల్యూ. డి.గ్రౌండ్స్‌ను ఎంపిక చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహంఏర్పాటులో తాను పాలుపంచుకున్నందుకు ఎంతగానో గర్వపడుతున్నానని,విగ్రహఆవిష్కరణ కార్యక్రమాన్నీ ప్రతీ ఒక్కరూ తిలకించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ ఒక కులానికి గాని, వర్గానికి కానీ చెందినవారు కారని, అంబేద్కర్ అందరివాడని అన్నారు.ఈనెల 19వ తేదీన విజయవాడలో జరగనున్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతీఒక్కరూహాజరు కావాలన్నారు. ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ ఒక వ్యతి కాదు ఒక శక్తి అని, ఆయన జీవితం భారత జాతికి గర్వకారణమన్నారు.దేశంలోని అణగారిన ప్రజలలో ఆత్మ గౌరవాన్ని నింపి, సగౌరవంగా తలెత్తుకుని జీవించేలా చేసిన వ్యక్తి డా.బి.ఆర్. అంబెద్కర్ అని, దేశ ప్రజలలో డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి స్ఫూర్తిని నింపిన నాయకుడు మరొకరు లేరన్నారు. జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతీ స్ఫూర్తిదాయకమైనదన్నారు.ఈనెల19వతేదీన విజయవాడ లో డా.బి.ఆర్.అంబేద్కర్125అడుగులకాంస్య విగ్రహం' సామాజిక న్యాయ మహాశిల్పంఆవిష్కరణ సందర్భంగా జిల్లాలో ఈ నెల 11వ తేదీనుండి19వ తేదీ వరకు అంబేద్కర్ జీవితంపై పాఠశాలలవిద్యార్థినీ, విద్యార్థులకువ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 3కెరన్,వంటిపలుకార్యక్రమాలు ప్రతీరోజు నిర్వహిస్తున్నామ న్నారు.డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. విజయరాజు మాట్లాడుతూ డా. బిఆర్. అంబేద్కర్‌జీవితంప్రతీఒక్కరికి ఆదర్శనీయమన్నారు.

జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్, డీ ఈ ఓ శ్యాం సుందర్, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, గృహ నిర్మాణ శాఖ అధికారి కె. రవికుమార్, పంచాయతీ రాజ్ ఎస్ ఈ కేదారేశ్వరరావు,ఆర్.డివో ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఏలూరు నగరపాలకసంస్థకమీషనర్ఎస్.వెంకటకృష్ణ,డిప్యూటీ మేయర్‌లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేశి శ్రీనివాస్, కోఆప్షన్ మెంబెర్ జాన్ మున్నుల జాన్ గురునాథ్, మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎన్ .ఎస్. కృపావరం, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, జాతీయ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘము అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ,ఎస్టీ, విజిలెన్సు కమిటీ సభ్యులు తోకల రాజేష్, వివిధ సంఘాల నాయకులూ పెరికె వరప్రసాద్, మెండెం సంతోష్ కుమార్, మేతర అజయ్ బాబు, పొలిమేర హరికృష్ణ, నేతల రమేష్ శ్యాం,సర్వేశ్వరరావు,వివిధశాఖలఅధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణీలను ఘనంగా సత్కరించారు. అనంతరం రేవులగడ్డ మణి సింగ్, అబ్బదాసరి జీవన్ ప్రసాద్, చాగంటి సంజీవ్, పౌల్ రాజు, సింగం పట్టాభి, అర్జీ ప్రసాద్ లను ఘనంగాసన్మానించారు.ఈసందర్భంగా గండికోట రాజేష్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యం సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, మెప్మాసిబ్బంది చేసిన కోలాటం సభికులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా భారత రాజ్యంగా పీఠిక ప్రతిజ్ఞను జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి సభికులచే చేయించారు.



## చిరు వ్యాపారులకు వరం జగనన్న తోడు..

### -జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



భీమవరం,మేజర్‌న్యూస్ : జగనన్న తోడు పథకం ద్వారా ఇస్తున్న రూ.10 వేలు రుణం ద్వారా చిరు వ్యాపారుల్లో ఆత్మగౌరవాన్ని పెంచుతుందని జిల్లాకలెక్టరు పి.ప్రశాంతిపేర్కొన్నారు. గురువారం వరుసగా 8వ విడత జగనన్న తోడు వడ్డీ లేని రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండిబటన్‌నొక్కి లబ్ధిదారు ల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, యంబిసి చైర్మన్ పెంద్ర. వీరన్న, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు వర్చువల్ గా తిలకించారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి జగనన్న తోడు ఎంతో సహాయంగా ఉంటుందని, సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వడ్డీ రాయితీ క్రింద 30,077 మంది చిరు వ్యాపారుల ఖాతాల్లో నేడు వడ్డీ రియంబర్స్ మెంటు క్రింద రూ.78,61,023 లు జమ చేయడం జరిగిందని మంచిశుభ పరిణామం అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.8వ విడత జగనన్న తోడు 30,077 మందికి రూ 78.61 లక్షలు నమూనా చెక్కును జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంబిసి చైర్మన్ పెంద్ర వీరన్న , జిల్లా వార్డు, గ్రామ గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిఆర్డిఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు ఎ.నాగేంద్ర ప్రసాదు, డిపియం కె శ్రీనివాస్, సిటి మిషన్ మేనేజరు సి హెచ్ నానిబాబు, పట్టణ సమైఖ్య అధ్యక్షురాలు సిహెచ్ కృపారాణి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఛాయాచిత్ర ప్రదర్శన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ ప్రారంభించారు. ఈనెల 19వతేదీనఅమరావతిలోస్మృతివనం ప్రారంభో త్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహాక్రతువుల నేపద్యంలో సామాజిక సమత సంకల్పం పేరిట జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.ఏలూరు జిల్లాకలెక్టరేట్ లోనిగోదావరిసమావేశమందిరంలోసాంఘీక సంక్షేమ శాఖ, జిల్లా సమాచార శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ జీవిత చరిత్రపై ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలతోకూడిన ఫొటోలు, ఇతర ఘటనలకు సంబంధించిన ఛాయాచిత్రాలు సందర్శకులను ఆలోచిం పచేశాయి. ఏలూరు నగరపాలక సంస్థ, ఇతరుల నుంచి సేకరించిన డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించి, అంబేద్కర్ రచించిన పలు పుస్తకాలతో కూడిన పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వీటిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్ పి డి. మేరీ ప్రశాంతి తిలకించారు.తొలుత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పూలమాల వేసినివాళులు అర్పించారు .ఈఛాయా చిత్ర ప్రదర్శన తిలకించిన వారిలో జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, కైకలూరు ఎమ్మెల్యేదూలం నాగేశ్వరరావు,జిల్లాఎస్పిడి.మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,అడిషనల్‌ఎస్పి ఎన్.సూర్య చంద్రరావు, డిఆర్వో యం.వేంకటేశ్వర్లు,డిప్యూటీ మేయర్లు నూకపాటిసుధీర్ బాబు,అర్‌డివో ఎన్.ఎస్ కె. ఖాజవలీ,పలువురు దళిత నాయకులు తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ జెడి జయప్రకాష్,డిఆర్డిఏపిడిడా.ఆర్.విజయరాజు, నగర పాలక సంస్థకమీషనరుఎస్.వెంకటకృష్ణ, జిల్లా పౌరసంబంధాల అధికారిఆర్.వి.ఎస్.రామ చంద్ర రావు, మెప్మా పిడి ఇమ్మానియేల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, మేతర అజేయ్ బాబు, మెండెం సంతోష్, నేతల రమేష్, పెరికే వరప్రసాద్,పొలిమేరహరికృష్ణ, దేవరకొండ వెంకటేశ్వర్లు, శ్యామ్, సర్వేశ్వరరావు తదితర దళిత నాయకులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి

### - సంబరాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్:**తెలుగువారిసంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి పండుగ అని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ, ఏలూరు జిల్లా ప్రభుత్వం యంత్రాంగం, హిందూ యువజనసంఘం(వైఎంహెచ్ఎ)సంయుక్త ఆధ్వర్యం లో స్థానిక వైఎంహెచ్ఎ హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ సంక్రాంతి సంబరాల్లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జ్యోతిప్రజ్వలనచేసిప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి , సాంప్రదాయాలకు నిలువుటద్దంగా కుటుంబ సమేతంగా కలిసి చేసుకునే ప్రత్యేకమైన సంక్రాంతి పండుగను నూతన సంవత్సరంలో మొదటి పండుగగా మూడు రోజులపాటు ఆనందోత్సహాలతోజరిగించుకోవడంఆచారంగా కొనసాగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పాల్గొనిభోగి,సంక్రాంతి,కనుమ మూడు రోజులపండుగ ఆనందోత్సాహాలతో ప్రజలందరూ ప్రతి సంవత్సరం జరిపించుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మీ మాట్లాడారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి చేతులమీదుగా 10 మందికి విశిష్ట సాహిత్య పురస్కారాల కింద రూ.10వేలనగదుతో జాయింట్‌కలెక్టర్‌బి. లావణ్యవేణి, సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మితో సన్మానించి మెమెంటోను అందజేశారు.

## కారుమూరి సునీల్‌కు వైసీపీ ఎంపీ అభ్యర్థి సీటు రావడం పట్ల హర్షం



**తణుకు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి తనయుడు, యువనేత కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ కు వైసీపీ అధిష్టానం ఏలూరు ఎంపీ అభ్యర్థిగా సీటు ఇవ్వడం పట్ల అత్తిలి ఏఎంసి డైరెక్టర్ తాతపూడి బోసు బాబు హర్షం వ్యక్తం చేశారు.తణుకుఅసెంబ్లీ నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి సునీల్ కుమార్ ఎంతో కృషి చేశారని,పేదలు,మహిళలు,యువతరం కోసంఎన్నో కార్యక్ర మాలు నిర్వహించిన సునీల్ కుమార్ ఎంపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని బోసు బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు అమలు చేస్తూ సునీల్ కుమార్ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించగలరని ఆయన ఆకాంక్షించారు.

## తమ భూములు త్రవ్వ వద్దని కేతవరం గ్రామస్థుల వేడుకోలు

### గ్రీన్ ఫీల్డ్ హైవే వారు అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు నిలిపివేయాలి





**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** పేదలకు అండగా ఉన్న ప్రభుత్వం టిడిపి అని, వైసిపి ప్రభుత్వం చేసే అక్రమాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో మళ్ళి అధికారంలోకి రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యావరపు శ్రీరామ్మూర్తి అన్నారు .కేతవరం గ్రామంలోటిడిపి అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇచ్చిన పట్టా భూమిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వారు గురువారం గ్రావెల్ త్రవ్వడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్థులతో కలసి అడ్డుకున్నారు .వివరాల్లోకి వెళితే కేతవరం గ్రామం సర్వే నెంబర్ 1/1లో సుమారు 1160ఎకరాలు భూమి ఉందని దానిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో113మంది అర్హులకు పట్టాలిచ్చారు.106 మందికి ఆన్ లైన్ అయ్యింది. ఇటీవలఆభూమికిఇచ్చినపట్టాలురద్దుచేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని పట్టాలు పొందిన రైతులు కోర్టు నుండి స్టేటస్కో తెచ్చుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వారు అక్రమంగా గ్రావెల్ త్రవ్వడానికి ప్రయత్నిస్తుండగా రైతులు అడ్డుకున్నారు .రైతులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలోనికొందరు నాయకులు మాకున్న కొద్దిపాటిభూమినికూడా మాకు లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుండితమకు రైతు భరోసా వంటి పథకాల ద్వారా నిధులు అందుతున్నాయని, కానీ కొందరు తమకు భూములు లేకుండాచేయాలని చూస్తున్నారని వాపోయారు.దీనిపైడిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి అక్కడ చేరుకొని వివాదాన్ని పెరగకుండా సర్థి చెప్పి అక్కడినుంచి అందరిని. పంపిం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే వారు సర్వే నెంబర్ 1/1లో గ్రావెల్ త్రవ్వడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్థలానికి రావడం జరిగిందన్నారు .రైతుల వద్ద ఉన్న స్టేటస్కో ను పరిశీలించి గ్రీన్ ఫీల్డ్ వారు త్రవ్వకాలనునిలిపివేయాలనిఆదేశించడం జరిగిందన్నారు.

ముందుగా సంఘటనా స్థలం వద్ద ఘంటా బుజ్జిబాబు ,నవీన్ ,సాంభ శివరావు ఆధ్వర్యంలోరైతులుఅక్రమ గ్రావెల్ త్రవ్వకాలు నిలిపివేయాలని నినాదాలు చేశారు.కార్యక్రమంలో రైతులతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు .

## సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి





### -జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**భీమవరం,మేజర్ న్యూస్:**సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ జిల్లా ఖజానా కార్యాలయం నందు సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువును జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రారంభించి ఖజానా కార్యాలయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతిసంబరాలు సాంప్రదా యం ఉట్టిపడేలా వేడుకగా జిల్లా ట్రెజరీఅధికారిఆదారిగణేష్ ఆధ్వర్యం లో నిర్వహించడాన్ని ప్రశంశించారు. కోలం ముగ్గులను, బొమ్మల కొలువును అలంకరణలను పరిశీలించి చాలా బాగుందని కితాబ్ ఇచ్చి, ఈ అలంకరణలో పాల్గొన్న మహిళా సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వాళ్ళ అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, కుటుంబ సభ్యులందరూ పండగ రోజుల్లో ఒక చోటచేరి ఆనందోత్సహాలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. బుద్ధిని వృద్ధి చేసుకోవడం అనేది సంక్రాంతి పండుగ లోని ఆంతర్యం అన్నారు.జిల్లా ట్రెజరీ కార్యాలయంలో తెలుగు సంక్రాతి పండుగను పురస్కరించుకొని మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా రంగవల్లులు, పువ్వులతో కార్యాలయాన్ని అలంకరించటం, బొమ్మల కొలువు, భోగి మంట, చెరుకు గెడలు, పూర్ణకలశాలు, ధాన్యపు కంకులు, రేగిపళ్ళు మొదలైన వాటితో సంక్రాంతి శోభను తీర్చిదిద్దారు. జిల్లా ట్రెజరీ సభ్యులందరికి "ఖేలో ఖజానా" పేరుతో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. తదుపరి క్రీడా విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.ఈ వేడుకలలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య బండారు పుట్టినరోజు వేడుక



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పుట్టిన రోజు వేడుక స్థానిక రాయిపేట కార్యాలయంలో అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలోతెలుగు సంప్రదాయాలకు అద్దం పడుతూ కోలాట నృత్యాలు, గంగిరెద్దు, సన్నాయి మేళాతాళాలతో జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మందికి పైగా అభిమానులు రక్తదానం చేశారు.యువత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వేల సంఖ్యలో అభిమానులు హాజరై మాధవ నాయుడుకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణంలో మాధవ నాయుడు పుట్టిన రోజు వేడుకనునిర్వహించారు.

# శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ భవనానికి పచ్చమట్ల సహకారం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు శ్రీ వేంకటేశ్వర ఆటో యూనియన్ వారి ఆహ్వానం మేరకు వారిని కలిసి వారు నిర్మించబోయే యూనియన్ భవన నిర్మాణంకు ఆయన వంతుగా 30,000 రూపాయలను యూనియన్ గౌరవ అధ్యక్షులు బాధర్వాడ కృష్ణ బాబు చేతుల మీదుగా యూనియన్ సభ్యులకు అందించిన శ్రీ పత్సమట్ల ధర్మరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆటో డ్రైవర్ ల అభ్యున్నతి కి తమ జనసేన పార్టీ తరుపున కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలోభీమడోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ప్రత్తి మధన్, తాటి మళ్ళ రామ్మూర్తి, భీమన దుర్గా పల్లవి, ఏర్రం శెట్టి వాసు, ముప్పిరీ శెట్టి దుర్గారావు, కనుమూరి లీల కృష్ణ, నీలం అజయ్,వెజ్జు బాబు నాయుడు,ఈత కోట సత్య కృష్ణ, వేజ్జు బాబు, అన్నదాసు కళ్యాణ్, ఈత కోట మున్నా,పంతం నరసింహమూర్తి, ముదునూరి ప్రసాద్ మరియు గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా,పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ

**- పోలిసు అధికారులకు జిల్లా ఎస్.పి మేరి ప్రశాంతి ఆదేశాలు**



**ఏలూరు మేజర్ న్యూస్:**రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ఏలూరు జిల్లాలోఉన్న డిఎస్పీలు,ఇన్స్పెక్టర్లుతో ప్రత్యేక సమావేశము గురువారం నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన విధి విధానాలు,పలు సూచనలు, సలహాలు,ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ సహజవుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన విధి విధానాలు, అమలు చేయాల్సిన నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు,నేరాలు, ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ రవాణా, అక్రమ ఆయుధాలు, ఇతర ప్రభావిత వస్తువులకు అడ్డకట్ట వేసే చర్యలు, సున్నితమైన, సమస్యాత్మక/అతి సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, పోలీస్ శాఖ తీసుకోవాల్సిన భద్రత చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎం.జె.వి భాస్కర రావు,ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్ ,డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు,దుర్గ ప్రసాద్, ఏలూరు డిఎస్పీ ఇ.శ్రీనివాసులు, జంగారెడ్డి గూడెం డిఎస్పీ ధనుంజయుడు, పోలవరం డిఎస్పీ రత్న రాజు నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శనీయులు

**- జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి**



**భీమవరం,మేజర్ న్యూస్:**డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సామాజిక సమతా సంకల్పం (జన్ బాగీదరి) కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ గురువారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ప్రారంభించారు.అంబేద్కర్ జీవితంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ముందుగా కలెక్టరేట్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ సామాజిక న్యాయం పై ప్రజలలో అవగాహన తీసుకు రావడానికి గత నాలుగు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నేటి యువత డా.బిఆర్ అంబేద్కర్ వంటి మహానేత జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవలను తెలుసు కోవాలని ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సువిశాల భారతదేశంలో ఎన్నో సామాజిక వర్గాలు ఉన్నప్పటికీ ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండడం రాజ్యాంగ ద్వారానే సాధ్యమని జిల్లా కలెక్టరుతెలిపారు.పేదరికంలో జన్మించి నప్పటికీ అన్ని పరిస్థితులను అధిగమించడం, చదువుతూనే ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని ఆయన నింపారన్నారు. ఇష్టంగా చదువుకుంటే ఎంత ఉన్నత స్థాయికి ఎదగవచ్చో చేసి చూపారన్నారు. విద్యావేత్తగా ఎదిగి దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించే డ్రాఫ్టింగు కమిటీకి చైర్మన్ గా వ్యవహరించారని ఆమె తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి మనమంతా పునరంకితం కావాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కెశోభారాణి,జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి.గణపతిరావు, జిల్లా ట్రైబల్ అధికారి డి.పుష్పరాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్లు జిల్లెళ్ళ సత్య సుధామ, సిహెచ్ మంగరాజు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కె.రాజారావు,నాయకులు పాలపర్తి జోన, కె సి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వేచ్ఛా ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల పరిస్థితిని మెరుగు పరిచేందుకు రాజ్యాంగపరమైన ఆదేశంతో వ్యవహరించే పార్ట్ 3,పార్ట్ 4లోని కొన్ని నిబంధనల ప్రకారం ప్రభుత్వం రూపొందించిన రక్షిత వివక్ష పథకం లేదా రిజర్వేషన్ విధానంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నిజమైన సహకారం ప్రతిబింబిస్తుందని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ హైకోర్టుల న్యాయవాది గొట్టుముక్కల అమూల్య స్పెన్సర్ అన్నారు. మహిళా లోకానికి హక్కులు, అవకాశాలతో పాటు, స్వేచ్ఛను కల్పించిన మహానీ యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈనెల 19వ తేదీన విజయవాడలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సామాజిక సమతా సంకల్ప కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు.

వెనుకబడిన తరగతులు. మైనారిటీల రక్షణకు సంబంధించిన ఆర్టికల్స్ 15(4),16(4),ఆర్టికల్ 30 వంటి నిబంధనలు పార్ట్ III, షెడ్యూల్ V VI షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్ తెగల అభ్యున్నతికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన రాజ్యాంగ రక్షణలో కల్పించారని కొనియాడారు. భారతదేశంలో ప్రజాస్వామ్య విజయానికి పరిస్థితులు.భారత రాజ్యాంగం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవిశ్రాంత ప్రయత్నాలు మ వ్యవస్థకు వ్యూహాత్మక విధానం ఫలితంగా ఉద్భవించిందన్నారు.భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన నిబంధనలు దళితులు,మహిళలు స్వేచ్ఛా అవకాశాలను ఆస్వాదించడానికి, వారి వ్యక్తిగత గుర్తింపును గ్రహించడానికి వీలు కల్పించాయని అమూల్య స్పెన్సర్ వివరించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రసిద్ధ ఉల్లేఖనాన్ని ఉటంకిస్తూ "రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం కాదు, అది జీవితానికి వాహనం, దాని స్ఫూర్తి ఎల్లప్పుడూ యుగ స్ఫూర్తి."అని వివరించారు.

## అంబేద్కర్ అందరి వాడు-ప్రపంచ దార్శనికుడు







**ఏలూరు,మేజర్ న్యూస్:**ప్రపంచ దార్శనికులు డా.బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్ పి డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తదితరులు సంతకాలు చేశారు.ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వారు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన అమరావతిలో స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహాక్రతువుల నేపద్యంలో సామాజిక సమత సంకల్పం పేరిట జిల్లాలో ఈనెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోజూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ దార్శనికుడైన డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వ లక్షణాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు.కుల నిర్మూలన ద్వారా మాత్రమే వ్యక్తి ,సమాజ, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ఆచరణాత్మకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కృషి చేశారన్నారు.అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన వారందరూ కూడా డా.బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు.

# 25వ వార్డులో జయహొ బిసి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**పట్టణంలోని25వ వార్డు నందమూరివివర్స్ కాలనీలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో జయహో బి.సికార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజుహాజరయ్యారు.స్థానిక చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమస్యలన్నీ తెలుగుదేశం జనసేన పార్టీల దృష్టికి తీసుకువెళ్తానని తెలుగుదేశం జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు చెప్పిన సమస్యలన్నీ తప్పకుండా తీరేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు,నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పెండ్ర శ్రీనివాస్,మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాలనాగబాబు, స్థానిక నందమూరివీవర్స్ కాలనీ తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య కళాశాలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**శ్రీ సూర్య జూనియర్ & డిగ్రీ కళాశాలలో సంక్రాంతిసంబరాలు ఘనంగా నిర్వహించారు .గురు వారం జరిగినఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథులుగా డాక్టర్ లు సిరిగినీడి రాజ్యలక్ష్మి,ఎం.పద్మావతి, ఎల్.దేవి కృష్ణ, వై శేషు కుమారి, బి దీప్తి మాధురి ,జె రాజలక్ష్మి,జె సూర్య సౌజన్య విచ్చేశారు. ప్రత్యేక అతిథులుగా రోటరీ క్లబ్ నరసాపురం ప్రెసిడెంట్ జి.సత్యవతి సెక్రెటరీ వి.అనసూయ , ట్రెజరర్ బి సూర్యకుమారి పాల్గొన్నారు.ఈ సంబరాల్లో గంగిరెద్దులు, భోగిమంటలు, ఎడ్ల బండ్ల ప్రదర్శన, హరిదాసులు, సరదా కోడిపందాలు, కోలాటం వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతపై క్విజ్, వ్యాసరచన పోటీలు, కబడ్డీ క్రికెట్లను నిర్వహించారు.పై విభాగాలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథి, విశిష్ట అతిథులు, ప్రత్యేక అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.భావితరాలకు సంక్రాంతి విశిష్టత తెలియజేయడంలో నేటి విద్యార్థిని విద్యార్థులు ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు.కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ "తల్లిదండ్రులకు, ఇతర ప్రముఖులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పండు రాజు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు పరామర్శ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**ఇటీవల కాలంలో ఇందుకూరి నరసింహారాజు (పండు రాజు) తల్లి అయిన పెనుమంట్ర 6వార్డు మెంబర్ ఇందుకూరి సుగుణవతి నవంబర్ 19వ తేదీన గుండెపోటుతో మరణించడం జరిగినది మరల పండు రాజు తండ్రి ఇందుకూరి సత్యనారాయణ రాజు డిసెంబర్ 30వ తేదీన గుండెపోటుతో మరణించడం జరిగినది వీరి కుటుంబ సభ్యులను ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు పరామర్శించారు విరి వెంట వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, పెనుమంట్ర గ్రామ ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, గరువు గ్రామ సర్పంచ్ ముదునూరి నాగరాజు, వైఎస్ఆర్ పార్టీ యూత్ పెనుమంట్ర మండల అధ్యక్షుడు కొవ్వూరు మోహన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ మాజీ%ఇ% మండల కన్వీనర్ సత్తి విష్ణుకుమార్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు, యూత్ పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల ఉపాధికి జగనన్న తోడు ఊతం





**-16,289 మంది లబ్ధిదారులకు రూ.17.23 కోట్లు వడ్డీ లేని రుణాలు**

**-డిశంబరు వరకు 26,339మందికి రూ.66 లక్షలు వడ్డీరాయితీ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :**జగనన్న తోడు పథకం 8వ విడత కింద జిల్లాలో 16,289 మంది లబ్ధిదారులకు ఒకొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ. 17.23కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు.గురువారం జగనన్న తోడు పథకం 8వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు,జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించినవారికి సంబంధించిన వడ్డీ రాయితీని కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమచేసే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు,పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తులవారి ఉపాధికి ఊతంగా జగనన్న తోడు నిలుస్తోందన్నారు. జగనన్న తోడు పథకం 8వ విడత కింద జిల్లాలో 16,289 మంది లబ్ధిదారులకు ఒకొక్కరికి రూ. 10 వేలు చొప్పున రూ. 17.23 కోట్లు లబ్ధిదారులకు జమచేయడం జరిగిందన్నారు. జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 26,339 మంది లబ్ధిదారులకు రూ. 65.62 లక్షలు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద లబ్ధిదారులకు జమచేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, మాట్లాడుతూ చిరువ్యాపారులు సాంప్రదాయ వృత్తులవారికి జగనన్నతోడు అపన్న హస్తంగా నిలుస్తోందన్నారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న తోడు ద్వారా అందిస్తున్న రూ.10 వేల రుణం ద్వారా చిరువ్యాపారుల్లో ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 1817 మంది లబ్ధిదారులకు రూ. 1.93 కోట్లు రుణంగా అందించగా, వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 1092 మందికి రూ. 3.73 లక్షలు జమచేయడం జరిగిందన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**రాష్ట్ర ఫైర్ అండ్ డిజాస్టర్ డీజీపీ పీవీ సునీల్ కుమార్**



**చింతలపూడి, మేజర్ న్యూస్:**గ్రామీణ ప్రాంత యువత క్రీడల పట్ల శ్రద్ధ చూపాలి అని రాష్ట్ర ఫైర్ అండ్ డిజాస్టర్ డీజీపీ, ఆల్ ఇండియా అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపకులు పివి సునీల్ కుమార్ సూచించారు. గురువారం చింతలపూడి మండలంలో పలు కార్య క్రమాల్లో సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అల్ ఇండియా అంబేద్కర్ మిషన్ అధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్,కబడ్డీ పోటీలను గ్రేస్ మైదానంలో ఆయన ప్రారంభించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ,అప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు అని ఆకాంక్షించారు.

చింతలపూడి నా సొంత ఊరు అని, ఇక్కడ అభివృద్ధి పనులు చేయడానికి ఎప్పుడూ సిద్ధమేనని సునీల్ కుమార్ ప్రకటించారు. పర్యటనలో భాగంగా స్థానిక నందమూరి కాలనీ లో ఉన్న డా.అంబేద్కర్ భవన పునః నిర్మాణ పనులు ను పర్యవేక్షిం చారు.అనంతరం ఇటీవల కాలం చేసిన దళిత ఉద్యమ నాయకుడు బండి ఆశీర్వాదం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఎయిమ్ ప్రెసిడెంట్. వాసే ఆనంద్. సెక్రటరీ.పి. రాం బాబు. జిల్లా. కో.కన్వీనర్. గొందిరాజు. ఎయిమ్ నాయకులు కాకర్ల సత్యం.ఎన్ ఎస్ రాజేంద్ర కుమార్.కె.బుచ్చిబాబు,క్రీడా పోటీల ఆర్గనై జర్ రజనీ, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు క్రీడా పోటీల్లో పాల్గొన్నగా పియి టిలు పి. వేణు,ఎండీ.యూసుఫ్‌లు పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.



# జనవరి 14, 15 తేదీల్లో జీ తెలుగు పండగంటే ఇట్టి వుండాలా

**బావ మరదళ్ల సరదా సంక్రాంతి సంబరాలు**




**రాజమండ్రీ,మేజర్ న్యూస్:** వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తేలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా, అందులో పడమటి సంధ్యా రాగం సీరియల్ నటీనటులు, గాయనీగాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్ కిడ్స్ రాజ శేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురిచేయడం ఖాయం.ఈ కార్యక్రమంలో వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొంటుంది. చమత్కారంగా మరియు వినోదాత్మకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్స్ లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్తేజకరమైన, ఫన్నీ అవార్డులను తీసుకోడానికి పోటీ పడతారు. వీటిని అత్యంత హాస్యభరితమైన రీతిలో ఎప్పటికీ గుర్తిండేలా అందిస్తారు. ఈ ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రదానం తర్వాత ప్రేక్షకులకు మరొక సర్ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు. సంక్రాంతి అనగానే గుర్తుకువచ్చేది రకరకాల వంటలు, పిండి వంటలు. ఆ సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద థాలీని తయారు చేసింది. రకరకాల ప్రాంతాలకు చెందిన స్వీట్లు, పిండి వంటలు, పచ్చళ్లు, పొడులు, కూరలు.. ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహారపదార్థాలను ప్రత్యేక నైపుణ్యం గల పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించేలా అతిపెద్ద థాలీని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటారు.రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహరించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారు. 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి ఆద్యంతం వినోదాన్ని పంచుతుంది. ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుంది. ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేం దుకు సన్నద్ధమవుతున్నారు. కాబట్టి, ఆనందం, నవ్వులు మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు అందిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలని పండగ వేళ మీరూ మిస్ కాకండి!

# బిజెపి వ్యతిరేకశక్తులను కూడగడతాం

**- అంగన్‌వాడీల సమస్యను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి ఎదురుదెబ్బ**

**- రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి జనసేన ఊడిగం**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



**ఏలూరుమేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక పార్టీల న్నింటినీ కూడగట్టి ముందుకు సాగుతామని, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన ఊడిగం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నా యంటూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. ఏలూరులో నిర్వహించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై గురువారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు.సిపిఎం రెండురోజుల రాష్ట్ర కమిటీ సమావేశాలు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయన్నారు. ప్రజాసమస్యలు, రాజకీయ పరిస్థితులపై సమీక్షించి నిర్ణయాలు తీసుకున్నామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మోడీప్రభుత్వం జిందాల్‌కు అప్పగించిం దన్నారు. అంగన్‌వాడీలు రోడ్డున పడి 31రోజులు గడుస్తున్నా సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి అంగన్‌వాడీలంతా సంక్రాంతి పండుగ జరుపుకునేలా చూడాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి అంగన్‌వాడీలను చీల్చడం, అణిచివేయడం చేస్తే వైసిపికి రాజకీయంగా ఎదురు దెబ్బ తప్పదన్నారు. తొలుత తాళాలు పగలగొడితే తల్లులు రక్షణగా నిలిచారని, తర్వాత ఎస్మా ప్రయోగిస్తే రాజకీయ నాయకులు అండగా నిలిచారని, ఇప్పుడు నోటీసులు ఇస్తుంటే పౌరహక్కుల సంఘాలు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లాకార్యదర్శి ఎ.రవి, ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం
12 జనవరి 2024


## లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళులు




**తాడేపల్లిగూడెం/పెంటపాడు మేజర్ న్యూస్:** బీ జై జవాన్ జై కిసాన్ అనే నినాదం చేసిన లాల్ బహదూర్ శాస్త్రి 58వ వర్ధంతి సందర్భంగా పలువురు లాల్ బహదూర్ శాస్త్రికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ వారుపెంటపాడు డి.ఆర్ గోయెంక కాలేజీ, పోస్ట్ బేసిక్ హైస్కూల్,తాడేపల్లిగూడెం డి.ఆర్ గోయెంక ఉమెన్స్ కాలేజీ, తాడేపల్లిగూడెం గర్ల్స్ హై స్కూల్, నారాయణపురం డిగ్రీ కాలేజీ, పెద్ద తాడేపల్లి గవర్నమెంట్ హై స్కూల్లో ట్రస్ట్ చైర్మన్, ట్రస్ట్ మెంబర్స్ వారి ఆధ్వర్యములో లాల్ బహదూర్ శాస్త్రి కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి గురించి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియచెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాబోలు వెంకటేశ్వరావు, బొచ్చు విశ్వనాథం, పులవర్తి మల్లికార్జున రావు, ఎన్‌విఎస్ఎస్ జనార్ధనరావు,ఎం హనుమంతరావు, మూర్తి స్టూడియో అప్పారావు, కృష్ణారావు, కసిరెడ్డి శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మిని జాబ్ ఫెయిర్‌లో 28 మందికి ఉద్యోగాలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో టి.టి.డి.సి బిల్డింగ్ గురువారం నిర్వహించిన మిని జాబ్ ఫెయర్ కు 89 యువత హాజరు కాగా 28 మంది వివిధ కంపెనీలలో ఉపాధి పొందినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మిని జాబ్ ఫెయిర్ నందు, హెట్రో డ్రగ్స్, ఇన్నోవసర్స్, పే.టి.యంల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రంలో జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి మధు భూషణ్ , యుంగ్ ప్రొఫిషన్ ప్రవీణ్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి కైకరపు ప్రవీణ్, స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ రాజరాజేశ్వరీ, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శ్యామ్, సునీల్ పాల్గొన్నారు.

## మండల స్థాయిలో 16వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం





**భీమడోలు ,మేజర్ న్యూస్ :**ఉపాధి హామీ పనులపై గత 15 విడతలుగా నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సందర్భంగా 0శాతం రికవరీతో భీమడోలు మండలం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎ. రాము, జిల్లా విజిలెన్స్ అధికారి వి.విజయలక్ష్మి తెలిపారు. భీమడోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భీమడోలు మండల స్థాయిలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పథక సంచాలకులు ఎ. రాము మాట్లాడుతూ, భీమడోలు మండలంలో సామాజిక తనిఖీ సందర్భంగా కొలతలు నమోదులో కొద్దిపాటి వ్యత్యాసం ఉన్నట్లు గమనించామన్నారు దీని నివారణకు ఎం బుక్ లో ఎప్పటికప్పుడు కొలతలను నమోదు చేయడం ద్వారా దీనిని అధిగమించవచ్చునని తెలిపారు. ఎవెన్యూ ప్లాంటేషన్ సందర్భంగా మొక్కల పెంపకం దశల వారిగా ఇతర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నమోదు చేయటం ,కంప్యూటర్ లో లోడ్ చేయడం ద్వారా సదరు పనులపై ఆరోపణలకు అవకాశం ఉండదన్నారు. ఉపాధి హామీ నిధులతో మండల ఒక్కింటికి అనుసంధాన రోడ్డు నిర్మాణానికి 60 లక్షల రూపాయల కేటాయింపు జరిగినప్పటికీ వాటితో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు రావాల్సి ఉండమని తెలియజేశారు. నూతన పనులను గుర్తింపులు గతంలో చేసిన పనులను మరొకమారు చేయటం కన్నా ,నూతనంగా పనులను గుర్తించి వ్యవసాయానికి సహకరించే ,గ్రామానికి అవసరమైన పనులు చేయాలని సూచించారు .ప్రస్తుతం నిర్వహిస్తున్న 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆర్థిక సంవత్సరం చేపట్టిన రూ.13.63 కోట్లు పనులపై నిర్వహించిన తనిఖీల వివరాలుగతంలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా నమోదైన అభ్యంతరాలు పై సమీక్ష ఉంటుందని తెలియజేశారు. ఇతర శాఖ ద్వారా చేపట్టే సామాజిక తనిఖీలు కాగితాల ఆధారంగా నిర్వహిస్తారని ,దీనికి విరుద్ధంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ కింద క్షేత్రస్థాయి తనిఖీ ,పనుల్లో పాల్గొన్న వారి వ్యక్తిగత అభిప్రాయాలు ఇతర అంశాలు పరిగణలోనికి తీసుకోవడం ద్వారా తనిఖీలు చేస్తారన్నారు. దీనివల్ల తనిఖీలు పారదర్శకంగా ఉంటాయని తెలియజేశారు. ఉపాధి హామీ పథకం జిల్లా విజిలెన్స్ అధికారి వి.విజయలక్ష్మి మాట్లాడుతూ, మండల పరిధిలో గత 15 విడుదలగా రూ.60కోట్ల రూపాయల విలువ గల ఉపాధి పనులు చేపట్టారని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులు కారణంగానే 12 ,13 ,14 విడతల్ల సామాజిక తనిఖీల్లో అతి తక్కువ రికవరీలు ఉన్నప్పటికీ అవి సాంకేతిక పరమైన లోపాలని ,వాటిని సరి చేస్తున్నామని తెలియజేశారు అనంతరం సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల వారీగా తాము నిర్వహించిన తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలను తెలియజేశారు .కార్యక్రమంలో ఉపాధి హామీ ఏలూరు ఎ.పిడి. జి సుధాకర్ ,ఉపాధి హామీ ఎస్ఆర్పి గౌరీ శంకర్, ఉపాధి హామీ భీమడోలు కార్యక్రమ అధికారి సిహెచ్ పద్మావతి దేవి ,సహాయ కార్యక్రమ అధికారి కె. పద్మ ,మండల పరిషత్ అధ్యక్షులు కె.రామయ్య , ఎంపిటిసి సభ్యులు జాన్సన్ ,వైసిపి ప్రముఖులు తుమ్మగుంట రంగా ,పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ,ప్రముఖులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా పూర్తి చేయండి

ప్రభుత్వ విప్ ముదునూరి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**పురపాలక సంఘం పరిధిలో పలు వార్డుల్లో జరుగుచున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు గురువారం పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలు,ఇతర అభివృద్ధి పనులు పురోగతిపై అధికారులతో మాట్లాడారు. వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతంగా చేయాలని పనుల్లో ఎటువంటి న్యాన్యత లోపాలు ఉండకూడదని ఆయన అన్నారు. శానిటేషన్ పై అధికారులు పూర్తి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వివిధ పనులకు నిధులు మంజూరై టెండర్లు పూర్తయినవి వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆయన అన్నారు. 8,వ వార్డు పీచు పాలెం స్మశాన వాటిక పనులు ఓవర్ హెడ్ అండ్ పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం చైర్ పర్సన్ చాంబర్‌లో పురపాలక సంఘం పరిధిలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని,మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు,డి ఈఆర్ రమేష్ బాబు, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## డైమండ్స్ లయన్స్ హంగర్ రిలీఫ్...





తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు స్ఫూర్తి దాయకం గా మారాయని 316 జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. డైమండ్స్ అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య పుట్టినరోజు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న 316+ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ జిల్లా లో గుర్తింపు కల్గిన క్లబ్ డైమండ్స్ లయన్స్ అని క్లబ్ ద్వారా మరింత మందికి సేవలు అందాలన్నారు క్లబ్ అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య ఆధ్వర్యంలో 180 రోజుల్లో 250 సేవా కార్యక్రమాలు జరగడం అభినందనీయం అన్నారు. ముందుగాశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో కాళ్ళ గోపి కృష్ణ ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరంపడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంల వృద్దులకు అన్నదానం, యాగర్లపల్లి ప్రేమలయ ఆశ్రమంలో పండ్లు, పౌష్టకాహారం అందించారు. లార్డ్సఆఫ్ లైఫ్ చిల్డ్రన్స్‌హోమ్‌కు రైస్‌బ్యాగ్ అందించారు యాచాకులకు ఫుడ్ పేకెట్స్ పంచారు ఈకార్యక్రమలో లయన్స్. పుత్రయ్య.. కుందుం వెంకటేశ్వరరావు యర్రా ఆంజినేయస్వామి కలవచర్ల సత్యనారాయణ, కోప్పేళ్ల సాయి సత్యనారాయణరాజు జామి సత్యనారాయణ అభయం లియో లయన్ అధ్యక్షులు మండే మాధురి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

ప్రభుత్వ విప్ ముదునూరి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధిపై అధికారులు చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు.గురువారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచులు, ఎంపీ టీసీల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై అధికారులు శ్రద్ధ చూపాలని అన్నారు. వివిధ దశల్లో ఉన్న పనులు, నిధులు మంజూరు అయ్యి మొదలు కాని పనులను వెంటనే మొదలు పెట్టి 20 రోజులలోగా పూర్తి చేయాలని అధికారులు ఆయన ఆదేశించారు. మండలంలోని కొత్త నవరసపురం, పాత నవరసపురం త్రాగునీటి సమస్యలపై అధికారులు చర్యలు తీసుకుని వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు.గ్రామాల్లో రేవుల నిర్మాణానకు రూ:3 లక్షలు మండల పరిషత్తు నిధులను మంజూరు చేయడం జరిగినదని వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తిచేయలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. జగనన్న నిర్మాణాలు, బరియల్ గ్రౌండ్ లెవెలింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపీడీవో వీరభద్రరావు,హౌసింగ్ డిఇ వెంకటేశ్వరరావు, ఏఈ రవీంద్ర గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలకు స్పందన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి డిగ్రీ కళాశాల నందు ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు మంచి స్పందన వచ్చిందని ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్ అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వినూత్నంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పాలకొల్లు నియోజకవర్గం విశేషంగా క్రికెట్కు 60 టీములు రావడం ఈ యొక్క క్రీడపై యువతలో ఉన్న అభి రుచికి నిదర్శనం అన్నారు, వాలీబాల్, కోకో, కబడ్డీ వంటి క్రీడలు నిర్వహిస్తూ గ్రామాలలో ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి రాష్ట్ర జాతీయ స్థాయిలో నిలబెట్టాలని సంకల్పంతో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు, 15 సంవత్సరాల నుండి 80 సంవత్సరాలు వయసు ఉన్న వారిని ప్రోత్సహించడం వైసిపి ప్రభుత్వానికి ఆ ఘనత దక్కుతుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ, చెన్ను విజయ్, పలువురు వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అందరూ తరలి రావాలి



పిలుపునిచ్చిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు




**కైకలూరు, మేజర్‌న్యూస్:** డా.బిఆర్ అంబేద్కర్ అంటే ఒక కులానికి, ఒక మతానికి చెందినవాడు కాదని అటువంటి మహానుభావుని గుర్తుగా 125 అడుగుల కాంస్య విగ్రహమును ఆవిష్కరించి, స్మృతివనం ఏర్పాటు..రాష్ట్రానికే కాదు భారతదేశానికే గర్వకారణమని అటువంటి మహా అద్భుతమైన రోజున ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చిన శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు కైకలూరులోని రైల్వే స్టేషన్ వద్ద గల పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఎస్సి, ఎస్టి నాయకులతో ఈ నెల 19వ. తారీకున జరగబోవు డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సమయాత్త సమావేశమునకు ముఖ్య అతిధిగా పాల్గొని నియోజకవర్గంలోని ఎస్సి, ఎస్టి నాయకులతో పాటు ప్రతి ఒక్కరు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యవలిసిందిగా తెలియచేశారు. డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం అందించటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ ని ఎమ్మెల్యే డిఎన్ఆర్ అన్నారు. అనంతరం నాయకులతో కలసి ఈ నెల 19వ. తారీఖున జరగబోవు డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షులు తేరా ఆనంద్, ఏలూరు డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుదీర్ బాబు, ఏలూరు కో ఆప్షన్ సభ్యులు మున్నల జాన్ గురునాధ్, ఏలూరు నగర ఎస్సి సెల్ అధ్యక్షులు & కార్పొరేటర్ పొలిమేర దాసు, ఏలూరు కార్పొరేటర్ గరికపూడి ఇమ్మానుయేలు, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు పెరికే వరప్రసాద్, ఏలూరు ఏఎంసి డైరెక్టర్ మేతర సురేష్, ఎస్సి, ఎస్టి సెల్ విజిలెన్స్ సెల్ సభ్యులు మట్టా రాజు, ఏలూరు జిల్లా యూత్ కార్యదర్శి దేవదాసు ప్రేమ బాబు, గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్ సెల్ నాయకులు బొడ్డు నోబుల్, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, కురేళ్ళ బేబీ, ఉప్పలపాటి నాగమణి, ఎస్సి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

అకస్మాత్తుగా రోడ్డుపై పడిన భారీ కొమ్మ
ఎండిపోయిన కొమ్మలను తొలగించాలని కోరుతున్న ప్రజలు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. సమయానికి ప్రధాన రహదారిపై ఎవరూ లేకపోవ దంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. బుట్టాయి గూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారిలోని కొమ్ముగూడెం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో పక్కనే ఉన్న రావి చెట్టు భారీ కొమ్మ అకస్మాత్తుగా విరిగిపడింది. అదే సమయానికి బొలెరో మినీ వ్యాను రావడంతో చెట్టుకొమ్మ వ్యాన్ పై పడింది. సమయానికి వ్యాను రాకపోయి ఉంటే అటు ఇటు తిరిగే వాహనదారులు మీద గాని రోడ్డుపై నడిచే ప్రజల మీద కానీ పడే ఉండేది. అదృష్టవశత్తు సమయానికి వ్యాన్ రావడం చెట్టుకొమ్మ దానిమీద పడటం ఒకేసారి జరగటంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.వ్యాన్‌కిగానిడ్రైవర్‌గానిఎటువంటిప్రమాదం సంభవించలేదు. బుట్టాయిగూడెం జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిపై రోడ్డు సమీపంలోని భారీ వృక్షాలు పెరిగిపోవడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందోననిప్రయాణికులుభయాందోళన చెందుతున్నారు. గతంలో కూడా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బడి పిల్లలు వెళ్లిన కొద్ది క్షణాలకే భారీ చెట్టు విరిగి పడింది. అప్పుడు కూడా ఎటువంటి ప్రమాదంజరగకపోవడంతోఅందరూఊపిరి పీల్చుకున్నారు. జిల్లాస్థాయి అధికారులు గాని సంబంధిత శాఖ అధికారులు గాని భారీ వృక్షాలకు ఉన్న ఎండిపోయిన కొమ్మలను తొలగించాలని ప్రమాదల నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి

– 12వ తేదీ నోటిఫికేషన్ జారీ



**భీమవరం,మేజర్ న్యూస్ :**దేశంలోనే పైలట్ ప్రాజెక్టు తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి మొత్తం టీమ్ ను అభినందించి, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా జాయింటు కలెక్టర్ ఛాంబరులో తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి, 12 వ తేదీ శుక్రవారం నోటిఫికేషన్ జారీ తదితర అంశాలపై ఆర్డీవో కె.చెన్నయ్య, జిల్లా సర్వే అధికారి కె జాషువా, సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ దేశంలోనే పైలట్ ప్రాజెక్టు క్రింద తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి అవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,మొత్తం టీమ్ ను అభినందించారు. పూర్తయిన దస్త్రాలను, మ్యాప్ లను పరిశీలించి ఆయన సంతృప్తి చేశారు.12వ తేదీ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. చెన్నెయ్య, జిల్లా సర్వే అధికారి కె జాషువా, పురపాలక సంఘం కమీషనరు డా.ఏ శామ్యూల్, తహశీల్దారు యస్ శివ శంకర్, జిల్లా కలెక్టరేటు ల్యాండు తహశీల్దారు సి హెచ్ రవికుమార్, సహాయ సిటీ ప్లానర్ జి సీతారామ్, మండల సర్వేయరు ఆర్ రామ కృష్ణ, ఐటి టీమ్స్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఎస్సై చంటిబాబు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలో ఎవరైనా కోడిపందేలు, పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆగిరిపల్లి ఎస్సై నంబూరు చంటిబాబు తెలిపారు. గురువారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. బైండోవర్ మీరి ప్రవర్తించిన వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోడి పందాలు, పేకాట వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్నవ్యక్తులఆర్థికంగా నష్టపోతారని, తద్వారా కుటుంబ కలహాలు వస్తుంటాయని, సులభంగా డబ్బులు సంపాదించడానికి దొంగతనాలు చెయ్యడానికి ఆస్కారం ఉంటుందని, వీటి వల్ల పరోక్షంగా శాంతి, భద్రతలకు విఘాతం కలిగే అవకాశం వుంటుందని, కాబట్టి మండల ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించుటలో ఏచిన్నవిషయంలో కూడా నిర్లక్ష్యం వహించమని,కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీ మీ ప్రాంతాల్లో లేదా పొలాల్లో, రహస్య ప్రదేశాల్లో కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే సమాచారాన్ని 100 లేదా 9440796444నెంబర్లకు తెలియజేయవచ్చునన్నారు. సంక్రాంతి సంబరాల్లో యువత క్రికెట్,కబడ్డీ,వాలీబాల్,షటిల్, బాల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడలు నిర్వహించుకోవచ్చని,ప్రశాంతవాతావరణంలో పండుగ సంబరాలు నిర్వహించవలదిగా ఎస్సై సూచించారు.

## రాబోయే మూడు నెలలు గారపాటి చౌదరి గెలుపు కోసం కృషి

ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ వెల్లడి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికలలో ఏలూరు ఎంపీ గా గారపాటి సీతారామాంజనేయు చౌదరి గెలుపొందడం ఖాయమని, ఏలూరులో మూడు నెలల పాటు ఉండి ఆయన గెలుపు కోసం కృషి చేయనున్నట్లు ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ సంచలన ప్రకటన చేశారు. తపన ఫౌండేషన్ సహకారంతో జి ఆర్ జి సిటీ కేబుల్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరై అలరించారు. మహిళలు వేసిన రంగవల్లులను తిలకించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో అనంత శ్రీరామ్ మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా తాను సంపాదించిన సంపదతో నిస్వార్ధంగా తపన ఫౌండేషన్ ద్వారా సేవ చేస్తున్న గారపాటి చౌదరిని, ఆయన జీవితాన్ని చూసి తనకు స్ఫూర్తి వచ్చిందని మనం చేయలేని మంచి పనులు ఇతరులు చేస్తున్నప్పుడు అండగా నిలవాలనే ఉద్దేశంతో తాను వచ్చానని అన్నారు.2009 నుండి ఇప్పటివరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తాను పాట రాయని రాజకీయ పార్టీ లేదని, అప్పటినుంచి ఇప్పటివరకు అందరి ముఖ్యమంత్రులను కలిసి వాళ్లు అడిగిన పాటలు రాశానని కానీ తెర వెనకే ఉన్నాను గానీ తెర ముందుకు రాలేదు అని కారణం తనకు స్ఫూర్తి, ఉత్సాహానిచ్చే నాయకుడు కనిపించకపోవటమేనన్నారు. కానీ ఇప్పుడు గారపాటి చౌదరి చేస్తున్న మంచి పనుల నుండి స్ఫూర్తి పొంది వచ్చే మూడు నెలలు ఏలూరులో ఉండి ఆయన గెలుపు కోసం పని చేస్తానని అనంత శ్రీరామ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో గారపాటి చౌదరి ఏలూరు ఎంపీగా గెలవటం ఖాయమని అన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్
రెడ్ క్రాస్‌చే సామాజిక సమతా సంకల్పం రక్తదాన శిబిరం



**ఏలూరు, మేజర్ న్యూస్:** రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వ నాథ్ పిలుపు నిచ్చారు. అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని ఈ విషయంలో యువత ముందుండాలని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖలు సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. అలాగే రక్తదాన శిభిరాన్ని పరిశీలించిసారు. 65 యూనిట్స్ వరకు రక్తదానం చేసిన డ్వామా కార్యాలయం సిబ్బంది, ఆర్.టి.సీ సిబ్బంది, రామచంద్ర, ఏలూరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులను డీపీఓ అభినందించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ రాము, జిల్లా వైద్యాశాఖ అధికారి డా యం. నాగేశ్వరావు, డా వర ప్రసాద్ రావు, రెడ్ క్రాస్ కార్యదర్శి సీతారాం, పి.ఆర్.ఓ రమణ, డిపియం పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భీమడోలులో రా కదలిరా కార్యక్రమం నిర్వహణ కోసం స్థల పరిశీలన



**భీమడోలు,మేజర్‌న్యూస్:** భీమడోలు కేంద్రంగా ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో రా కదలిరా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆపార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. కార్యక్రమం నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించేందుకు ఆయన రా కదలిరా కార్యక్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు ,రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తో కలిసి భీమడోలు మండలంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భీమడోలు మండల పరిషత్ కార్యాలయం పక్కన గల ఖాళీ స్థలంలోగాని, లేదా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో గల హెలిప్యాడ్ ప్రాంతం గాని అనువుగా ఉండినట్లు గుర్తించామన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి ప్రముఖులు పలువురు హాజరయ్యారు.

## నేటి నుంచి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### ఎమ్మెల్యే కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా మూడు రోజులపాటు జరిగే ఎమ్మెల్యే కప్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు శు క్రవారం నుంచి ప్రారంభం ప్రారంభం కానున్నట్లు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు.ఈ పోటీలు పురుషులు మహిళలకు వేర్వేరుగా జరగనున్నాయి.14వ తేదీ ముగింపు రోజున సాయంత్రం నాలుగు గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగును. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు, క్షీరపురి ఉత్సవ కమిటీ చైర్మన్ చేగొండి సూర్య ప్రకాష్, ఎఎంసి మాజీ చైర్మన్ కబర్ధి తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా సూర్య మిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ యిర్రింకి సూర్యారావు, సినీ నిర్మాత వాకాడ అంజన్ కుమార్, సినీ గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్‌లకు పౌర సన్మానం జరుగుతుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.